

“అవును మీ అన్నయ్యా మెత్తనే, నువ్వూ

స్త్రీలు — వాళ్ళకు సిగ్గు ఎక్కువ. భర్తల వద్దనే సిగ్గుమానలేరు. మనం-మొగవాళ్ళం చాటూమాటూ లేకుండా రహస్యాలు మాట్లాడుకుంటాం... అదే అసలు కిటుకు...స్త్రీలు మరీ యింత పిరికివాళ్ళుగా కనపడ్డానికి. ప్రతీదానికీ తెరమరుగ్గా ప్రవర్తించడంలోనే ఉంది అసలైన ఆకర్షణ...వాళ్ళు అలా సిగ్గూ-బెరుకుతనం, భయమూ ప్రదర్శిస్తే, మగవాళ్ళు ఆ సిగ్గుచూసి ముగ్ధత్వమనీ అమాయకత్వమనీ,అభయం స్త్రీ సహజమైన భీరుత్వమనీ భావించి, తమ ధైర్య సాహసాల వల్లనే స్త్రీలను మిత్రులుగా చేసుకుంటున్నామనీ, ఆ స్త్రీలను రక్షించి వారి హృదయయాలను చూరగొంటున్నామనీ గర్విస్తారు. ఆ గర్వం పొడుకున్న హృదయంతో భార్యలను పసివాళ్ళలాగానూ, సేవకులుగానూ, అరక్షితలుగానూ, తమకు ఆశ్రయులుగానూ లోకువయిన దృష్టితో సాకుతారు. అలా తమ ఆధిక్యతను శాశ్వతపరుచుకుంటేగాని, మగవాళ్ళకి తృప్తి వుండదు.”

మా అన్నయ్యతోపాటు కాలేజీనుంచి వచ్చిన స్నేహితుల్లో ఒకరు మిగతావారికి మన స్తత్వాలను ఇలా విడమరచి చెబుతున్నారు. మరొకాయన షేక్స్పియర్ డ్రామాని టీపాయ్‌మీద వేసి కొడుతూ, “నువ్వు వెయ్యి చెప్పు-లక్ష చెప్పు ఆడవాళ్ళు దంతా, మూర్ఖతా, మంకుతనమూ, మడ్డితనమూ తప్ప మరోటి కాదంటాన్నేను. లేకపోతే-రోజూ కలసి మెలసి గడిపే భర్తతో కూడా బెరుగ్గా చాటుగా చరించడంలో అర్థమేమిటీ? వాళ్ళకి భర్తల కోర్కెలనూ, కులాసాలనూ-అనుసరించి నడుచుకునే మంచితనం లేదురా - ఏకోశానా లేదు. ఆ మంచి బుద్ధే ఉంటే-మొన్నటికి మొన్న-నా భార్య-ఎంత బతిమలినా, ఎంత భయపెట్టినా, ఏమేం చెప్పినా-నాతో పార్కుకు రాకపోవడానికి కారణం ఏమిటీ?” అని శకొయించారు.

మూడో స్టూడెంటు-“బజారులో నలుగురూ చూస్తారని సిగ్గూ బిడియమూ కాబోలురా పనీ భార్యకీ-పల్లెటూరి పిల్లయ్యే” అని సమర్థించాడు.

స్త్రీలనిమూర్ఖుల క్రింద జమకట్టి నాయన: “నీ బొంద...నలుగురూ చూస్తే పోయిందేమీ లేదనీ, తన నెవరూ కొరుక్కు తినరనీ, భార్యా భర్తలు కలిసి తిరగడం తప్పు కాదనీ, నా ఆనందంకోసమైనా నువ్వు రాకతప్పదనీ ఎన్నో చెప్పినా అదే పట్టుదలాయె” అని భార్యమీద విసుగు వెలువరించారు.

మొదట మాట్లాడిన మన స్తత్వ సిద్ధాంతి: “అదీఅసలు సంగతి...నీ ఆశ యేమోయీ అందాలకుందనపుబొమ్మ నా భార్య-అని పదిమందిలోనూ ప్రదర్శించుకోవాలనే ఉబలాటం! ఆమె పెంచబడ్డ వాతావరణమూ, సంస్కృతీ, పదిమందిలోనూ తిరగడం సిగ్గుచేటని భయపెట్టేది...మరి మీ యిదరికీ లంగరు కుదురుతుందా?.. కుదగదనుకుంటున్నావా? ఎందుకు కుదరదు? నువ్వు ఆమె సంస్కారాన్ని పెంపొందించాలి. ఆమెకు సామాజిక సత్యాలను గురించి విడమరిచి చెప్పాలి. ఆమెకూడా నీ దృక్పథం నేర్పాలి...అప్పుడు నీతో పార్కులకే కాదు, మరెక్కడికైనా సరే రావటానికి సిద్ధపడుతుంది” అని చెప్పారు.

వాకాయన చెబుతున్న విధానమూ, విశేషమూ పూర్తిగానచ్చాయి. దువ్వుకుందామని విరబోసుకున్న తలా, చేత పుచ్చుకున్న దువ్వెనా అలానే ఉండిపోయాయ్. తీసిఉన్న కిటికీ తలుపులగుండా యువకుల్ని చూస్తూ డ్రెస్సింగ్ టేబుల్

[illegible]



మెత్తనే నోయ్" అంది వదిన మూతి ముడిచి.

ముందు నుంచుని ఉన్నాను. వాళ్ళ సంభాషణ ఇంకా వినబుద్ధవుతూనే ఉంది. నాలుగయిదు రోజుల్లో కాపురానికి వెళుతున్న నాకు యీ సంభాషణలు కొంత సాయ పడేట్టుగావున్నాయ్. కాని— యింతవరకూ ప్రక్కగదిలో దుస్తులు మార్చుకుంటూ వదినెతో కిలకిలలాడుతున్న అన్నాయి వచ్చి మిత్రులను... "టయిమవుతూంది – పదండ్రా–ఈ ఫ్రాయిడ్ తీరీలూ, సంసారపులకలుకలూ తర్వాత వినొచ్చు" అంటూ తీసుకుపోయాడు.

ఏవో గొప్పవిషయాలు విందామని కుతూహల పడ్డ నేను నిరాశపడక తప్పిందిగాదు. మనస్తత్వాల్ని పరిశీలించినట్లు చెప్పి నాయనమాటలు యింకా నా చుట్టూముసురుకుంటూనే ఉన్నాయి...నిజానికి భార్యాభర్త లొకరినొకరు అర్థం చేసుకోవడమూ; తెలియజేసుకోవడమూ, దాంపత్య శోభకు దారి తీస్తాయిగాని; ఒకరినొకరు అర్థం చేసుకోకుండానే, ఒ.. టూవుంటే ఏంజరుగుతుంది? నిరంతరం రవరవలూ, మూతివిరుపులూ, చివాట్లూ, దెప్పళ్లూ...ఛీ ఏం బ్రతుకులవి? పరస్పరం ఆనందం చేకూర్చుకోవలసిన దంపతులు నిరంతరం శత్రువులుగా చరించడమా? అందుకనే మనదేశంలో ప్రతీకుటుంబము లోనూ ఏదో తీరని అశాంతీ, ఎప్పుడూ లకలుకలూ! వీటితోనే సమాప్తిమనజీవితాలు.

జడ వేసుకుంటూ ఇలా అనుకుంటున్నాను. మనసులో నాకు తెలిసిన దంపతులందరి జీవితాలూ తిరగవేసుకుంటున్నాను. ఒక్క జంటైనా పరిపూర్ణతృప్తి పొందుతున్నట్లు కనిపించటంలేదు. నటించడం చేతనయినవాళ్లు చూచేవాళ్ళకి ఆదర్శమైన జంటగా కనిపించవచ్చుగాని–లోపల, లోపల ఏదో ఒక భిన్నాభిప్రాయం; దాని సాకుగా, లకలుకలూ వుండకపోవు. మరి–దీనికంతటికీ కారణం స్త్రీయా పురుషుడా అంటే, ఒక్కరేనని చెప్పలేం...కొన్నిపట్ల స్త్రీ వల్ల లోపం అయిఉండవచ్చు. కొన్ని పట్ల పురుషదోష్యం అయి ఉండవచ్చు.. మొత్తంమీద ఇద్దరిలో లోపాలుంటేగాని ఈ లకలుక లేర్పడవు.

బొట్టు పెట్టుకుంటూ వుండగా మావదినె వచ్చింది. "అయితే–మీ అన్నయ్యెక్కడికెళ్లారోయ్?" అంది.

"ఇదేమిటి? అర్థాంగివి నీతో చెప్పకుండా, నాకు చెప్పి వెళ్ళాడా ఏమిటి?" అని అడిగాను.

"అబ్బో–అంత స్వారస్యంకూడానా మీ అన్నయ్యకూ?" అన్నది వదిన...

"ఏం-నువ్వు చెప్పేనమాటకు కాదనడుగా? అంతేలే...మెత్తనివాడు గనుక ఎన్నయినా అంటావ్!" అన్నానేను.

"అవును. మీ అన్నయ్యా మెత్తనే, నువ్వూ మెత్తనేనోయ్. అంతగా నామాట వినేవారు గనుకనే ఇంత సోయగంగా ఉంది నా బతుకు." అంది మూతి ముడిచి.

"ఇప్పుడు నీకేం తక్కువ వదినా? నువ్వడిగిందల్లా తెస్తూనే ఉన్నాడుగా మా అన్నయ్య."

"అవును-రెండునగలు చేయించేసరికి నన్నేదో ఉద్ధరించేశారంటున్నావ్... నువ్వు నా కన్నవారిచ్చిన కట్నానికి వడ్డీ కూడా గిట్టదీ పెట్టుబడికి. అది నువ్వెందుకెత్తుతావూ?" అని నిష్ఠూరం వొలికించింది ఒదిన...

"అసలా డబ్బంతా నీపేరే బేంక్‌లో ఉందిగా ఒదినా.. ఇంకా వడ్డీ తింటున్నదెవరూ?–అయినా మొన్న మరో నెక్లెస్ చేయించుతానంటే నువ్వే వద్దంటివిగా?" అన్నానేను, అన్నయ్యపక్షంగా.

"ఇహ బతుక్కి నగలేనా కావలిసింది?

(48-వ పేజీ చూడండి)

శీతలూ లెక్కేనటోయ్. అసలాక అచ్చటా
చ్చటా లేదని నే నఘోరిస్తూం
నూ!" అన్నది వదిన.

"ఏమో నమ్మా-నువ్వంతా కవిత్వం
గా, అర్థంకాకుండా మాట్లాడితే మాకేం
తెలుస్తుందీ? అసలు మా అన్నయ్య నీకేం
క్కువ చేశాడో చెప్పవయ్యే."

"ఇదుగో మధూ...పక్కింటి వారి
లు చూశావూ-రోజూ సినిమాకో,
ర్కకో, షైరుకో, వెళుతుందా...
.. నన్నెన్నడయినా మీ అన్నయ్య
ట బెట్టుకుని ఎక్కడికైనా తీసు
ళ్లాడా?"

ఆమాటలు వినేసరికి నాకు నవ్వాగింది
కాదు. "అయినా మనమిద్దరమూ కలిసి
ళుతూనేవున్నాంగా వదినా...మా
అన్నయ్యకదేమిటో అలవాటులేదు.
ఎప్పుడు బయల్దేరినా ఎవరోఒకరు స్నేహి
తులు వెంట వుంటారయ్యే...అంతేగాని
మీద ప్రేమలేకనా? నీకోర్కెతీర్చే ఇష్టం
కనా...నువ్వే చెప్పాదినా? మాఅన్నయ్య
ప్పేముందో!"

"ఇవముంటే స్నేహితు లడ్డువస్తారా
టోయ్? నువ్వు మరీ గమ్మత్తుగా
ప్పావు. నాలుగురోజుల్నుంచీ బ్రతిమాలు
ంటే సినిమాకు తీసుకువెళ్లరయ్యే..."

"పోనీ మనం వెళ్దాం పద వదినా..."

"నే(నాను...ఆయన నన్ను వెంట
కు తీసుకెళ్లేదాకా సినీమా అనేది
డనే చూడను..." అంటూ చరచరా
వెళ్లిపోయింది...

పాపం! పల్లెటూరిదయినా భర్తతో
ర్లకూ, సినిమాలకూ వెళ్ళాలనే ఆశ!
కదో తీరనికోర్కె అయి కూర్చుంది
ల్ను...మా అన్నేమో ఇంట్లో ఉన్నం
గా, వదినను వదిలి ఉండలేడుగాని,
క్కలెడితే ఆమెను మర్చిపోతాడు.
నా, ఆయనకది అలవాటూ, యీమె
అలవాటూ అని తెలుసుకొని, ఒకరి
కరు అర్థం చేసుకోవాలి. ఒకరి లోపా
కరు క్షమించుకోవాలిగాని, యీ రుస
లేమిటి?...

దుగో! వంటింట్లో గిన్నెలు
వుతున్నాయ్. ఇహ రెండుగోజుల
వదినగారి కోపానికి అంతుండదు...
వీళ్ళిద్దరిమధ్యా రాయబారాలు నడప
నాదుంప తెగుతుంది. ఆవిడమీద
, అన్నమీద వదినే లక్షఫుల్లింగాలు
రు. లక్షదెప్పళ్లూ..
హరి యిక వీళ్లిద్దరికీ ముడిపడదేమో
చాలా భయంవేస్తుంది నాకు...
తమాషా ఏమిటంటే! మూడో
ద్దరూ నాకంటికే కనపడరు.

వాళ్లగదిలో ఆహ్లాదంతా ఫకఫకలూ, పక
పకలూనూ...ఆరాత్రి పాయసంవంటతో
సర్దాగా భోజనాలవీ చేస్తాము... ★

# భుక్తా యాసము

(16-వ పేజీ తరువాయి)

వేసికొనివచ్చి మళ్ళీ కుర్చీలో కుర్చున్నా.
ఎండలు పెరిగిపోతున్నవి - ఈ సంగతి
మొన్న ఓ ముసలి డాక్టరుగారితో చెప్పితే,
ఆయన పరిహాసముగా నవ్వుతూ 'ఆ యేడు
కాయేడు పెరుగుతున్నది ఎండలు కాదు,
నీవయస్సు. వేడిని తట్టుకోలేక పోతు
న్నావు' అన్నాడు. బహుశా ఆయనా
ఈ విషయమై ఇదివరకే ఆలోచించి తన

వృద్ధాప్యమే ఎండలు పెరిగినట్లు తోచు
టకు కారణమని అనుకొన్నాడు కాబోలు-
ఆయన సమాధానము నేను నమ్మకపోయినా
ఎట్లా వాదించాలసింది తోచక ఊరు
కొన్నా. కాని ఈవేళ పత్రికల పుటలు
తిప్పుతూ వుండగా రోజు రోజుకీ భూమి
వేడెక్కుతున్నదని వ్రాసిన శ్రీ జార్
మన్ (*Georgeman*) వ్యాసము చూచాను.
ఆహా! అయితే మనము ఎప్పటివలే రైటేను.
డాక్టరుతో ఈ విషయము సగర్వముగా
ఎప్పుడైనా చెప్పుదామని నిశ్చయించు
కొన్నాను. వెంటనే తీసి ఆ పత్రిక
డ్రాయరులో జాగ్రత్తపరిచాను. (ఈ
వుక్రోషమంతా నావయస్సు పెరుగు
తున్నదని డాక్టరు గుర్తుచేసినందుకే నను
కుంటాను!)-భూమండలపు ఉష్ణము దిన
దినానికి పెరుగుతున్నదని సశాస్త్రీయంగా
రూఢీపరచటమైనదట. కారణాలు చాలా
వున్నవట. బొగ్గుపులుసువాయువు ఎక్కు
వగా వుత్పత్తి అగుట, వృక్షజాలము
లన్నీ క్షీణించుట (వనమహోత్సవముల
ఆవశ్యకత ఇంక విదితమే) *Radio activity* ఎక్కువగుటచేతనూ ఈ ఉష్ణము అధి
కమగుచున్నదని పెద్ద పెద్ద శాస్త్రవేత్తల
నమ్మకమట. కొలది కాలములో ప్రస్తుతము
ఐసుతో కప్పబడ్డ ప్రదేశాలన్నీ నివాస
యోగ్యములగునట. త్వరలోనే భూమండల
ములో మనమునివసించుట అసాధ్యమగునని,
అప్పుడు మనము ఇతర గోళాలు ఏవైనా
నివాసయోగ్యమాయని వెదుక్కొవలసి
వస్తుందని వ్యాసకర్త వ్రాసినాడు !

చంద్రమండలానికి ఎట్లాగూ వెళ్లే ప్రయ
త్నంమీదున్నారుకాబట్టి, ఈ భూమండల
నివాసులు భూమి అట్టే వేడెక్కకముందే
ఆ చంద్రమండలానికి ప్రయాణానికి శుభ
ముహూర్తము నిశ్చయించుకుంటే మంచిది.
'శుభస్య శీఘ్రం.' ★

sad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St Madras